


**విధి నిర్వహణలో విగతజీవులై..**
తెలంగాణలోని కోదాడ వద్ద ముందు వెళ్తున్న లారీని కారు ఢీకొన్న ప్రమాదంలో ఆలమూరు ఎస్సై అశోక్, ఆత్రేయపురం కానిస్టేబుల్ బ్లెసస్ జీవన్ దుర్మరణం పాలయ్యారు.

8లో



**జలపుష్ప విలాసం!**
ఉప్పాడ మేజర్ హార్బర్, అమీనాబాద్ సాగరతీరం చేపల క్రయవిక్రయాలతో కళకళలాడింది. మత్స్యకారులకు సుమారు రూ.90 లక్షల విలువైన చేపలు లభించాయి.

**డెల్టాలకు 11 వేల క్యూసెక్కులు**



ధవళేశ్వరం: ఖరీఫ్ సాగు కోసం కాటన్ బ్యారేజీ నుంచి గురువారం గోదావరి డెల్టా కాలువలకు 11 వేల క్యూసెక్కుల నీరు వదిలారు. దీనిలో తూర్పు డెల్టాకు 3 వేలు, మధ్య డెల్టాకు 2 వేలు, పశ్చిమ డెల్టాకు 6 వేల క్యూసెక్కులు చొప్పున విడిచిపెట్టారు. బ్యారేజీ వద్ద నీటిమట్టం 9.25 అడుగులు ఉంది.

## న్యూస్‌రీల్

### జిల్లాలో సగటు వర్షపాతం 18.2 మిల్లీ మీటర్లు



అమలాపురంలో కురుస్తున్న వర్షం

అమలాపురం రూరల్: బంగాళాతంలో ఏర్పాడిన అల్పపీడనం వల్ల కోనసీమ జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం రాత్రి మొదలైన వర్షం గురువారం ఉదయం వరకు పడుతూ పలు చోట్ల భారీగా కురిసింది. 24 గంటల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. గురువారం ఉదయం ఎనిమిది గంటల వరకూ జిల్లా వ్యాప్తంగా 18 మిల్లీ మీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. కొత్తపేట మండలంలో అత్యధికంగా 46.1 మిల్లీ మీటర్లు, అంబాజీపేటలో అత్యల్పంగా 8.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

**మండలాల వారీగా..**
అయినవిల్లి 36.2, ముమ్మిడివరం 30.4, కె.గంగవరం 30.2, పి.గన్నవరం 29.4, కపిలేశ్వరపురం 20.2, రామచంద్రపురం 21, ఆత్రేయపురం, మండపేటలలో 14.6, కాట్రేనికోన 14.4, అమలాపురం, ఆలమూరు, అల్లవరం, ఉప్పలగుప్తం 13.2 చొప్పున, రావులపాలెం 12.2, మామిడికుదురు, ఐ.పోలవరంలలో 12.4 చొప్పున, మలికిపురం 10.6, సఖినేటిపల్లి 10.4, రాజోలులో 10.2, రాయవరం 12 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

### మాదకద్రవ్యాలకు దూరంగా ఉందాం



ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్. చిత్రంలో జేసీ నిశాంతి, పోలీస్ అధికారులు

**అమలాపురం రూరల్:** ప్రజలు మత్తు పదార్థాలకు అలవాటు పడ్డారంటే సమాజం తిరోగమనంలో పయనిస్తోందని, అలాంటి చోట సామాజిక, మానసిక, శారీరక అనారోగ్యాలు తలెత్తి భవిష్యత్తును కుంగదీసే ప్రమాదం ఉందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అన్నారు. గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని డ్రగ్ రహిత ఆంధ్రప్రదేశ్ మన లక్ష్యం అనే నినాదంతో 'మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ప్రాణాలను కాపాడుకుం దాం' అనే నినాదంతో గురువారం కొంకాపల్లి సత్తెమ్మ తల్లి గుడి నుంచి పేరూరు జంక్షన్ వరకు విద్యార్థులతో మాదక ద్రవ్యాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. జేసీ నిశాంతి మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడటం సమాజానికి చాలా నష్టం కలిగిస్తుందన్నారు. ఒకప్పుడు పట్టణాలు, నగరాలకే పరిమితమైన మత్తు పదార్థాల జాడ్యం ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలకూ పాకిందన్నారు. ఆర్డీఓ కె.మాధవి విద్యార్థులతో డ్రగ్స్ తీసుకోబోమని ప్రమాణం చేయించారు. డీఎస్పీ టీ.ఎస్ఆర్ కె.ప్రసాద్, డీఈవో షేక్ సలీం బాషా, డీఎంహెచ్ఓ దుర్గారావు దొర, ఐడీసీఎస్ పీడీ శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.



ఉప్పలగుప్తం మండలం వానపల్లిపాలెంలో సాగుకు దూరంగా వరిచేలు



మధ్య డెల్టా కాలువకు లొల్ల లాకుల వద్ద నీటి అడ్డుకట్ట (ఫైల్)

# ఖరీఫ్ సాగేనా!

- శివారుల్లో సాగుపై అనుమానాలు
- జూన్ 1న విడుదల చేసిన నీరు 20వ తేదీ నాటికీ చేరని వైనం
- వర్షాలు కురుస్తున్నా మందకొడిగా నారుమడులు
- జిల్లాలో 1.75 లక్షల ఎకరాల్లో వరిసాగు అంచనా
- 849 ఎకరాల్లో వెదజల్లు పద్ధతిలో..

సాక్షి, అమలాపురం: ఆశల సాగు ఖరీఫ్ జిల్లాలో మూడు అడుగులు ముందుకు.. ఆరు అడుగులు వెనక్కు అన్నట్టుగా ఉంది. శివారుల్లో ముంపు భయం.. ఆలస్యంగా వదలిన సాగునీరు.. విడుదల కాని ధాన్యం సొమ్ములు... ప్రభుత్వం అందించని అన్నదాతా సుఖీభవ పెట్టుబడి సాయం ... ఇలా చెప్పుకుంటూ పోతే ఖరీఫ్‌కు అడుగడుగునా అవాంతరాలే. దీనితో శివారుల్లో ముందస్తు సాగు అటుంచి ఆలస్యంగానైనా సాగు చేస్తారనే నమ్మకం కలగడం లేదు.

గోదావరి డెల్టాలో ఖరీఫ్ సాగు సత్తను తలపిస్తోంది. గడిచిన మూడేళ్లుగా ముందస్తు సాగు జరిగిన ఈ ప్రాంతంలో ఈ ఏడాది ఖరీఫ్ ఆలస్యమవుతోంది. తొలకరి సాగుకు వేగంగా నారుమడులు పడే జూన్ నెలలోనే ఖరీఫ్ మందకొడిగా సాగుతోంది. జిల్లాలో 1.75 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ సాగు లక్ష్యం కాగా ఇప్పటి వరకు కేవలం 12,640 ఎకరాలకు సరిపడా అకుమడులు పడ్డాయి. అలాగే మరో 849 ఎకరాల్లో వెదజల్లు పద్ధతిలో విత్తనాలు చల్లారు. మొత్తంగా ఇప్పటి వరకు 13,489 ఎకరాల్లో మాత్రమే సాగు మొదలైనట్టు అంచనా. అంటే ఇప్పటి వరకు పది శాతం కూడా నారుమడులు పడలేదు. జిల్లాలో

**గత రెండు రోజులుగా జిల్లా వ్యాప్తంగా ఒక మోస్తరు వర్షం పడుతుండడంతో రైతులు నారుమడులు, వెదజల్లు దుక్కులకు సిద్ధమవుతున్నారు. దీంతో ఈ వారం రోజులలో కొంత మేర నారుమడులు వేగం అందుకుంటున్నాయని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేస్తు**న్నారు.

**అడుగడుగునా ఆటంకాలు**
జిల్లాలో ఖరీఫ్ ముందుకు సాగడం లేదు. సాగు చేసేందుకు సన్నాహాలు చేసుకుందామనుకున్న రైతులకు పలు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. ముందస్తు సాగు చేద్దామంటే జూన్ 1న కాలువలకు నీరు విడుదల చేసినా 20 తరువాత కాని చేలకు చేరలేదు. పెట్టుబడులకు చేతిలో చిల్లిగవ్వ లేకుండా పోయింది. అలాగే శివారుల్లో ముంపు భయం వీడలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పంట నష్టపోతే పరిహారం వస్తుందనే భరోసా లేకుండా పోయింది. ఈ కారణాలతో రైతులు కూడా ఉత్సాహంగా ముందుకు రాలేదు.

**ముందస్తు లేకుండా చేశారు**
ముందస్తు సాగు చేయడం ద్వారా కోనసీమ (మధ్య డెల్టా)లో ఖరీఫ్ పంటను ముంపు నుంచి కాపాడుకునే అవకాశముంది. లేకుంటే అక్టోబరు 15 నుంచి నవంబరు 15 మధ్య ఈశాన్య రుతుపవనాల వల్ల కురిసే భారీ వర్షాలు.. బంగాళాఖాతంలో ఏర్పడే తుపానుల వల్ల రైతులు పంట నష్టపోతున్నారు. ముందస్తు సాగు వల్ల పంట ముంపు నుంచి బయట పడుతుందని రైతుల అంచనా. దీనిని గుర్తించి గత ప్రభుత్వం ముందస్తు సాగుకు దన్నుగా జూన్ 1వ తేదీన సాగునీరు విడుదల చేసేది.

కూటమి ప్రభుత్వం మాత్రం జూన్ 1న ధవళేశ్వరం, బొబ్బర్లంక హెడ్ స్లూయిజ్‌ల ద్వారా సాగునీరు వదిలినట్టే వదిలి తూర్పు డెల్టా కాలువలపై వేమగిరి వద్ద 15 తేదీ వరకు, మధ్య డెల్టా కాలువపై లొల్ల లాకుల వద్ద 20వ తేదీ వరకు నీరు నిలిపివేశారు. దీనితో శివారు ప్రాంతాలకు నీటి విడుదల ఆలస్యమైంది. ఈ సమయంలో నారు వేస్తే జూలై మొదటి వారంలో వర్షాలకు దెబ్బతింటుందని, ఆలస్యం వేస్తే మంచిదనే ఉద్దేశంతో ఉన్నారు. దీని వల్ల కూడా నారుమడులు ఆలస్యం కానున్నాయి.

### పెట్టుబడులకు సొమ్ములు లేవు

ఖరీఫ్ రైతులకు పెట్టుబడి సొమ్ముల కొరత పట్టిపీడిస్తోంది. గత ఖరీఫ్ వర్షాలు, తుపాన్ల వల్ల దెబ్బ తినడం, రబీ సొమ్ములు ఇప్పటికీ అందకపోవడంతో ఇప్పుడు ఖరీఫ్‌కు అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొంది. రైతుకు అన్నదాత సుఖీభవ పేరుతో రూ.20 వేలు అందిస్తామని కూటమి ప్రభుత్వం చెప్పింది. కాని ఇవ్వలేదు. గత ఏడాదికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.ఆరు వేల పీఎం కిసాన్ సమ్మాన్ నిధి సొమ్ములు మాత్రమే అందించింది. ఒక్కొక్క రైతుకు రూ.14 వేల చొప్పున జిల్లాలో సుమారు 1,45,890 మంది రైతులకు ఇవ్వాల్సిన రూ.204.24 కోట్ల సొమ్ములు చెల్లించలేదు. ఈ ఏడాది ఇవ్వాల్సిన అన్నదాత సుఖీభవ **నిధులు ఇప్పటికీ జమ కాలే**దు.

### ధాన్యం అమ్మినా నిధులు జమ కాలేదు

**రబీ ధాన్యాన్ని ప్రభుత్వ** కొనుగోలు కేంద్రాల **ద్వారా విక్రయిస్తే చేస్తే** 24 గంటలలో వారి **ఖాతాల్లో జమ చేస్తాం**" అని చెప్పిన కూటమి **ప్రభుత్వం ధాన్యం కొని** నెలన్నర అవుతున్నా **సొమ్ములు ఖాతాలలో** జమ చేయలేదు. **ప్రభుత్వం ఏర్పాటు చేసి**న 334 కొనుగోలు కేంద్రాల **ద్వారా 2.7 లక్షల** మెట్రిక్ టన్నుల ధాన్యం **సేకరించారు. దీని విలువ** రూ.613.08 కోట్లు **కాగా, ఇప్పటి వరకు రైతు**లకు రూ.364.43 కోట్లు **చెల్లించారు. ఇంకా రూ.**248.65 కోట్లు చెల్లించాల్సి **ఉంది. రైతులకు గత** మే నెల 8వ తేదీ నుంచి **ఇప్పటి వరకు చెల్లిం**పులు లేకపోవడంతో రైతులు రోడ్డున పడి ఆందోళన చేస్తున్నారు. అయినా కూటమి ప్రభుత్వం నుంచి ఉలుకూపలుకూ లేకుండా పోయింది.



ఐ.పోలవరంలో దమ్ము చేస్తున్న రైతు



ధాన్యం సొమ్ము కోసం కలెక్టరేట్ వద్ద సోమవారం ఆందోళన చేసిన రైతులు

## పెద్దపేట విద్యార్థులను తరలించం

- డీఈఓ సలీం బాషా
- పలు పాఠశాలల తనిఖీ

**ఉప్పలగుప్తం:** మండలంలోని ఎస్.యానంలోని పెద్దపేట పాఠశాల విద్యార్థులను ఎక్కడికీ తరలించబోమని ఆ పాఠశాలలోనే కొనసాగేలా చర్యలు తీసుకున్నట్టు డీఈఓ సలీం బాషా ఆ తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. మండలంలోని భీమనపల్లి, గొల్లవిల్లి, ఎన్.కొత్తపల్లి, ఎస్.యానం జెడ్పీ ఉన్నత పాఠశాలలను, ఎస్.యానంలో ఉన్న ఎంపీపీ పాఠశాలలో డీఈవో సలీం బాషా గురువారం తనిఖీ చేశారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని, విద్యామిత్ర కిట్లను ఆయన పరిశీలించారు. అలాగే ఎస్.యానం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఓ పాఠ్యాంశాన్ని బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌ను విజయవంతం చేయాలని హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. ఒకటో తరగతిలో 19,335 మంది విద్యార్థులను చేర్చాలన్నది లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 14.894 మందిని చేర్పినట్టు తెలిపారు. ఈ నెలాఖరు లోగా మిగిలిన వారిని చేర్పించేలా చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. ఎస్.యానం గ్రామంలో పెద్దపేట పాఠశాలలో మోడల్ స్కూల్ పేరుతో తమ పిల్లలను దూర ప్రాంతాలకు పంపబోమని డీఈఓ పేర్కొన్నారు. విద్యార్థులతో తల్లిదండ్రులు నిరసన చేపట్టడంతో ఆ పాఠశాలను డీఈఓ సందర్శించి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా స్థానిక పాఠశాలలోనే తరగతులు కొనసాగేలా చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. ఆయన వెంట ఎంఈవోలు కె.కిరణ్‌బాబు, ఎస్.సత్యకృష్ణ తదితరులున్నారు.



ఎస్.యానంలో మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో సలీం బాషా

## భక్తులు సంతృప్తి చెందేలా సౌకర్యాలు

- ఆర్‌జేసీ త్రినాథరావు
- వాడపల్లి వెంకన్న క్షేత్రం సందర్శన
- క్యూ లైన్లు, శానిటేషన్ పరిశీలన

**కొత్తపేట:** కోనసీమ తిరుమల వాడపల్లి క్షేత్రంలో భక్తులు మంచి వాతావరణంలో స్వామివారి దర్శనం చేసుకుని, అన్న ప్రసాదం స్వీకరించి, నూరు శాతం సంతృప్తి చెందేలా వారికి మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్టు దేవదాయ-ధర్మాదాయ శాఖ ఆర్‌జేసీ వేంద్ర త్రినాథరావు తెలిపారు. గురువారం ఆయన వాడపల్లి క్షేత్రాన్ని సందర్శించారు. ఆలయ పరిసరాలు, క్యూ లైన్లు, పారిశుధ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఓ నల్లం సూర్యచక్రధరరావు క్షేత్రంలో భక్తులకు అమలు చేస్తున్న సౌకర్యాలు, చేయాల్సిన పనులను ఆర్‌జేసీకి వివరించారు. అనంతరం ఆర్‌జేసీ విలేకరులతో మాట్లాడుతూ వాడపల్లి, అన్నవరం, సింహాచలం ఆలయాలలో క్యూ లైన్లు, పారిశుధ్య నిర్వహణను పరిశీలించి, అవసరం మేరకు అభివృద్ధికి చర్యలు తసుకుంటున్నట్టు తెలిపారు. అంతకు ముందు త్రినాథరావు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఈఓతో పాటు వేదపండితులు ఆయనకు స్వామివారి చిత్రపటాన్ని అందచేశారు.



వాడపల్లి క్షేత్రాన్ని పరిశీలిస్తున్న ఆర్‌జేసీ త్రినాథరావు

**రూ.1.45 కోట్ల ఆదాయం**
కాగా స్వామివారికి హుండీల ద్వారా రూ.1,45,16,599 ఆదాయం వచ్చినట్టు దేవదాయ-ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, దేవస్థానం ఈఓ నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. ఆలయంలోని హుండీలను 28 రోజుల అనంతరం గురువారం వసంత మండపంలో లెక్కించారు. ప్రధాన హుండీలు, విశ్వేశ్వరస్వామి వారి హుండీల ద్వారా రూ.1,22,85,766, అన్నప్రసాదం హుండీల ద్వారా రూ.22,30,833తో మొత్తం రూ. 1,45,16,599 ఆదాయం వచ్చినట్టు వివరించారు. అలాగే బంగారం 37 గ్రాములు, వెండి 890 గ్రాములు, పలు దేశాల కరెన్సీ నోట్లు వచ్చాయని ఈఓ తెలిపారు. పర్యవేక్షణ అధికారులుగా జిల్లా దేవదాయ శాఖ అధికారి, అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ, పలివెల ఉమా కొప్పేశ్వర స్వామివారి దేవస్థానం ఈఓ పీవీవీఎస్ కామేశ్వర రావు, గోపాలపురం గ్రూపు దేవాలయాల గ్రేడ్-3 ఈఓ బీ కిరణ్ పాల్గొన్నారు.



ఆలయంలో హుండీల సొమ్మును లెక్కిస్తున్న సిబ్బంది

# సిరుల సీమలో మందుపాతర

- బిక్కుబిక్కుమంటూ ప్రజల జీవనం
- కేజీ బేసిన్‌లో బతుకు దుర్భరం
- నిర్లక్ష్యంగా పైప్‌లైన్లు, ట్రంక్‌లైన్ల నిర్వహణ
- బావుల కనెక్టింగ్ పాయింట్ల వద్ద లీకేజీలు
- నగరం విస్ఫోటానికి 11 ఏళ్లు

**మలికిపురం:** నగరం ఆయిల్ రిఫైనరీ సమీపంలోని నివాస ప్రాంతాల మధ్య 11 ఏళ్ల కిందట సంభవించిన భారీ విస్ఫోటం ఎంతో మంది జీవితాలను కకావికలం చేసింది. నాటి ఘటన నేటికీ వారి కళ్ల ముందు మెదులుతూ, కాళరాత్రిని తలపిస్తూ నిద్ర లేకుండా చేస్తోంది. నాటి దుర్ఘటన ఆయిల్, గ్యాస్ వ్యాపార సంస్థలకు ఏమాత్రం గుణపాఠం నేర్పలేదని తరచూ సంభవిస్తున్న ఘటనలు రుజువు చేస్తున్నాయి. 2024 జూన్ 27 తెల్లవారుజామున సంభవించిన ఈ దుర్ఘటన 20 మందికి పైగా అమాయకుల ప్రాణాలను బలిగొంది. ఇటువంటి ఘటనలు జరుతాయని ముందే గ్రహించిన కొందరు మేధావులు కేజీ బేసిన్‌కు 40 ఏళ్ల క్రితం పెట్టిన పేరు 'మందుపాతర'. భూగర్భంలోని చమురు నిక్షేపాలను బయటకు తీస్తున్నామని సగర్వంగా ప్రకటించే ఆయా చమురు సంస్థలు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలను హరిస్తున్నాయి. ఈ ఘటనకు ముందూ వెనుకా కూడా అనేక లీకేజీలు, బ్లో అవుట్ ఘటనలకు కోనసీమ జిల్లా నిలయమవుతోంది.

**సమాచారం బదలాయింపు లేదు**
నగరం పేలుడు అనంతరం కేజీ బేసిన్‌లో పైప్‌లైన్ల మార్పులు జరిగాయి. కోనసీమలో ఉప్పునీటి ప్రభావం అధికమైంది. ఈ నేపథ్యంలో పైప్‌లైన్లు దెబ్బ తింటున్నాయనే వాదన ఉంది. కేజీ బేసిన్‌లో గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా(గెయిల్)కు మొత్తం 900 కిలోమీటర్లు మేర గ్యాస్ పైప్‌లైన్లు విస్తరించి ఉన్నాయి. అలాగే కెయిర్న్, రిలయన్స్ సంస్థలకు చెందిన గ్యాస్ పైప్‌లైన్లూ ఉన్నాయి. గెయిల్ పైప్‌లైన్లను కోనసీమతో పాటు ఇక్కడి నుంచి కొవ్వూరు, విజ్జేశ్వరం, వేమగిరి, కాకినాడ, విజయవాడ, కొండపల్లి, హైదరాబాద్ వరకూ ఏర్పాటు చేశారు. నగరంలో గెయిల్ పైప్‌లైన్ పేలుడు అనంతరం కేంద్ర పెట్రోలియం శాఖ ఆదేశాల మేరకు పలు సర్వే సంస్థలతో పైప్‌లైన్ల నాణ్యతపై పరిశీలన జరిపించారు. అనంతరం 2014లో ఇచ్చిన నివేదిక ఆధారంగా కేజీ బేసిన్‌లో గెయిల్ గ్యాస్ పైప్‌లైన్లన్నీ అప్పటికే సుమారు 25 ఏళ్ల క్రితం వేసినవని, వీటిలో సుమారు 700 కిలోమీటర్ల లైన్లు మార్చాలని ఆయా సంస్థలకు సూచించారు. అప్పట్లో దూర ప్రాంతాలకు గ్యాస్ సరఫరా చేసే ట్రంక్ లైన్ల మార్పు జరిగింది. ఈ పనులు కూడా జరిగి 11 ఏళ్లవుతోంది. ప్రస్తుతం ఈ లైన్ల నాణ్యతపై ఓఎన్‌జీసీ - రెవెన్యూ అధికారుల మధ్య సమాచారం బదలాయింపు లేదు. ప్రమాదం జరిగితే తప్ప వీటిపై దృష్టి పెట్టడం లేదు. పరిశీలన అంతకంటే లేదు.



అడవిపాలెంలో గ్యాస్ లీక్ (ఫైల్)

**ఆయిల్ పైప్‌లైన్లు కూడా అంతే..**
కోనసీమలోని వివిధ ప్రాంతాల్లోని సుమారు వందకు పైగా గ్యాస్ బావుల నుంచి తాటిపాక రిఫైనరీ వద్దకు నాలుగు అంగుళాల పైప్‌లైన్ల ద్వారా ఆయిల్ కం గ్యాస్ తరలిస్తారు. మరో వంద బావుల నుంచి కేశనపల్లి, అడవిపాలెం, కేశవదాసుపాలెం గ్యాస్ కలెక్షన్ స్టేషన్ల(జీసీఎస్)కు కూడా 4 అంగుళాల పైప్‌లైన్లతో గ్యాస్, ఆయిల్ తరలిస్తారు. ఇవి ఓఎన్జీసీ పరిధిలో ఉంటాయి. ఇవన్నీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల నివాసాల మధ్య ఉన్నాయి. ఈ లైన్లు సుమారు 5 వేల కిలోమీటర్లకు పైగా విస్తరించి ఉన్నాయి. ఇవి కూడా శిథిలమై తరచూ పేలిపోతున్నాయి. అలాగే, బావుల వద్ద కూడా తరచూ లీకేజీలు వెలుగు చూస్తున్నాయి. బావుల్లోకి వేసిన పైప్‌లు, వెల్ క్యాప్‌లు శిథిలమయ్యాయి.

**పొగమంచు చూసినా భీతిల్లుతున్న ప్రజలు**





పొగమంచును చూసినా గ్యాస్ అని స్థానికులు భయపడుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. గ్రామాల్లో ఆయిల్ బావుల వద్ద, గ్యాస్ లైన్లు వెళ్లిన ప్రాంతాల్లోనూ పొగమంచు కనపడినా ప్రజలు భయపడిపోతున్నారు. లీకైన గ్యాస్ పొగమంచు మాదిరి అలముకోవడమే కారణం. ఇది నిప్పు తగిలితే అంటుకుంటుంది. దీంతో, తెల్లవారుజామున పొయ్యి వెలిగిద్దామన్నా కూడా ఆందోళన చెందాల్సిన దుస్థితి అక్కడి ప్రజలది.



2014 జూన్ 27న నగరంలో ట్రంక్ లైన్ పేలుడుతో ఏర్పడిన గొయ్యి



పొగమంచు కాదు... కేశనపల్లిలో గ్యాస్ బావి లీకేజీ (ఫైల్)

### నిక్షేపాల వెతికితీత ప్రారంభం నుంచే ప్రమాదాలు

- 1990లో కొమరాడ ఆయిల్ బావి బ్లో అవుట్.
- 1994లో అమలాపురం వద్ద బోడసకుర్రు బ్లో అవుట్ .
- 1995లో కొత్తపేట మండలం దేవరపల్లి బ్లోఅవుట్
- 2011లో రాజోలు మండలం కడలిలో పొన్నమండ నుంచి తాటిపాకకు వెళ్లే గెయిల్ పైప్‌లైన్ పేలుడు.
- 2012లో రాజోలు మండలంలో కాట్రేనిపాడు లంక బావి బ్లో అవుట్ కొద్దిపాటిలో తప్పింది. (రాత్రంతా కష్టపడి అరికట్టారు.)
- 2014లో నగరం గెయిల్ పైప్‌లైన్ విస్ఫోటం.
- 2014లో గొల్లపాలెం - కరవాకలో త్రుటిలో తప్పిన బ్లో అవుట్.
- 2015లో కేశవదాసుపాలెం జీసీఎస్‌లో ఆయిల్ పైప్‌లైన్ పేలుడు.
- 2016లో అడవిపాలెం వద్ద నగరం మాదిరి గ్యాస్ పైప్‌లైన్ పేలినా నిప్పు అంటుకోకపోవడంతో ఒక కాలనీకి త్రుటిలో తప్పిన ముప్పు.
- గ్రామాల్లో ఏటా రెండు నెలలకోసారి తరచూ గ్యాస్ లీకేజీలు.

**నాణ్యత లోపం కూడా..**
పైప్‌లైన్ల నిర్మాణంలో కూడా నాణ్యత లోపం చాలా ఉంటోంది. ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న పైప్‌లైన్ల నిర్మాణంలో బాధ్యతగా వ్యవహరించడం లేదు. ఇష్టానుసారం కాంట్రాక్టులు ఇచ్చి, నాణ్యత లేని పైప్‌లైన్లు వేయడం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఓఎన్జీసీ, గెయిల్ అంటే ఆడిట్ లేని పద్దులు ఉంటాయని, ఇష్టానుసారం దోచుకోవచ్చనే విమర్శ ఉంది. దీనికి తగ్గట్టుగానే ఈ సంస్థల కాంట్రాక్టు పనులూ జరుగుతున్నాయి.

## క్లుప్తంగా

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ఎదురెదురుగా వాహనాలు ఢీకొని ఘటన**



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ముత్యాలు

**తాళ్లపూడి:** మండలంలోని అన్నదేవరపేట వద్ద రెండు మోటార్ సైకిళ్లు ఢీకొన్న ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందాడు. ఎస్సై టి.రామకృష్ణ తెలిపిన వివరాల మేరకు అన్నదేవరపేటకు చెందిన కొయ్య ముత్యాలు (38) ఠాగూర్ ఫ్యాక్టరీలో పని చేస్తున్నాడు. గురువారం ఉదయం పని ముగించుకుని తన స్కూటీపై ఇంటికి వస్తుండగా అదే గ్రామానికి చెందిన ఎస్కే సుధీర్ తాళ్లపూడి నుంచి అన్నదేవరపేట వస్తూ అన్నదేవరపేట సొసైటీ వద్ద పరస్పరం ఢీకొన్నారు. ఈ ఘటనలో ముత్యాలు తీవ్రంగా గాయపడి సంఘటనా ప్రదేశంలో మృతి చెందాడు. గాయాల పాలైన సుధీర్‌ను 108లో గోపాలపురం ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

**యువకుడికి నివాళి**



మృత దేహానికి నివాళులర్పిస్తున్న తలారి వెంకట్రావు

ముత్యాలు కుటుంబ సభ్యులను వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త తలారి వెంకట్రావు, నాయకులు పిట్టా శ్రీనివాస్ పరామర్శించారు. సంతాపం తెలియజేశారు.



మత్స్య సంపదతో ఉప్పాడ హార్బర్‌కు చేరుకున్న బోట్లు



వలల నుంచి మత్స్య సంపదను తీస్తున్న మత్స్యకారులు



చేపలకు వేలంపాట నిర్వహిస్తున్న వ్యాపారులు



ఇతర రాష్ట్రాలకు చేపలను ఎగుమతి చేస్తున్న వ్యాపారులు

# జలపుష్ప విలాసం!

- చేపల విక్రయాలతో ఉప్పాడ తీరం కళకళ
- సుమారు రూ.90 లక్షల మేర వ్యాపారం

ఉప్పాడ మేజర్ హార్బర్, అమీనాబాద్ సాగరతీరం చేపల క్రయ విక్రయాలతో గురువారం కళకళలాడాయి. మత్స్యకారులకు కాకి కవళ్లతో పాటు పలు రకాల చేపలు చిక్కాయి. ఉప్పాడ, అమీనాబాద్, మూలపేట గ్రామాలకు చెందిన సుమారు 80 బోట్లపై మత్స్యకారులు వేటకు వెళ్లారు. ఈ ఒక్కరోజే మత్స్యకారులకు ఒక్కో బోటుకు 2 నుంచి 3టన్నుల వరకూ మత్స్య సంపద(కాణా గొరస) చిక్కింది. సుమారు రూ.90 లక్షల విలువైన సుమారు 90 టన్నుల చేపలు లభ్యమైనట్టు మత్స్యకారులు చెబుతున్నారు. మత్స్య సంపదను కేరళ, తమిళనాడు, కర్ణాటక తదితర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు.

– కొత్తపల్లి

# విధి నిర్వహణలో విగతజీవులై..

- రోడ్డు ప్రమాదంలో ఎస్సై, కానిస్టేబుల్ మృతి
- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు
- గంజాయి రవాణా నిందితుడి అన్వేషణలో దుర్ఘటన

**అలమూరు/కోదాడ రూరల్:** కర్తవ్య నిర్వహణే ప్రథమ ధర్మం అంటారు. ఆ కర్తవ్య నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బంది రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందడం ఆ కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. విధి నిర్వహణలో క్షణం తీరిక లేకుండా ఉండే ఆ ఉద్యోగులు శాశ్వత విశ్రాంతిని పొందారు. మాదక ద్రవ్యాల (గంజాయి) రవాణా చేస్తున్న నిందితుడిని పట్టుకోవడానికి వెళుతూ అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నియంత్రణ దినోత్సవం రోజునే ఓ ఎస్సై, ఓ కానిస్టేబుల్ అసువులు బాసారు.

వివరాల్లోకి వెళితే.. ఆలమూరు మండల పరిధిలోని 216 ఏ జాతీయ రహదారిలో గతంలో గంజాయి అక్రమ రవాణా కేసు నమోదైంది. ఆ కేసులో నిందితుల్లో ఒకరు హైదరాబాద్‌లో ఉన్నాడన్న సమాచారంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక ట్రాక్‌ను సొంతం చేసుకున్న ఎస్సై అశోక్ బుధవారం రాత్రి పది గంటలకు ఆత్రేయపురం పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఎస్.బ్లెసన్ జీవన్, రావులపాలెం సీఐ కార్యాలయం ఐడీ పార్టీ హెడ్ కానిస్టేబుల్ దొంగ స్వామితో కలిసి నిందితున్ని అరెస్ట్ చేసేందుకు డ్రైవర్ జి.రమేష్‌ను వెంటబెట్టుకుని ఎర్టిగా కారులో హైదరాబాద్‌కు బయల్దేరారు. మార్గమధ్యలో డ్రైవర్ తనకు నిద్రవస్తోందని చెప్పడంతో అంతర్రాష్ట్ర సరిహద్దు వద్ద ఏపీ వైపు గంటన్నర పాటు కారు పక్కకు ఆపి నిద్రించారు.

**బయల్దేరిన 10 నిమిషాలకే..**

కొద్దిసేపటి తర్వాత వీరు తిరిగి హైదరాబాద్‌కు బయల్దేరగా.. ఆ తర్వాత పది నిమిషాలకే కోదాడ పట్టణ పరిధిలోని దుర్గాపురం జంక్షన్‌లో రోడ్డుపై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి కారుతో ఢీకొట్టారు. కోదాడ పట్టణ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం స్థానికంగా ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఈ ప్రమాదంలో ఎస్సై అశోక్ (45) కానిస్టేబుల్ బ్లెసన్ (32) అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. అందులో ప్రయాణిస్తున్న డ్రైవర్ రమేష్, హెడ్ కానిస్టేబుల్ స్వామి తీవ్ర గాయాలతో బయట పడ్డారు. విధి నిర్వహణలో రాజీ పడకుండా, అక్రమార్కులకు సింహస్వప్నంగా, రక్షణ కోసం వచ్చిన వారికి ఆపద్బాంధవుడిగా పేరు తెచ్చుకున్న అశోక్ మృతితో అంతటా విషాదం అలముకుంది.



కోదాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎస్సై అశోక్‌ను బయటకు తీస్తున్న పోలీసులు



ఆలమూరులో బ్లెసన్ మృతదేహాన్ని తిలకించేందుకు భారీగా చేరుకున్న ప్రజానీకం

**కారులో ఇరుక్కుపోయిన ఎస్‌ఐ మృతదేహం**

లారీని కారు వెనుక నుంచి ఢీకొట్టడంతో కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. కారు ముందు భాగంలో కూర్చున్న ఎస్‌ఐ మృతదేహం అందులో ఇరుక్కుపోయింది. కోదాడ పోలీసులు కారు భాగాలను తొలగించి అతికష్టం మీద ఆయన మృతదేహాన్ని బయటకు తీశారు. ఈ ఘటన తర్వాత లారీతో సహా డ్రైవర్ పరారయ్యాడు. అయితే పోలీసులు లారీని పట్టుకుని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

**కోనసీమ ఏఎస్పీ, కోదాడ డీఎస్పీ నివాళులు**

కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో ఎస్‌ఐ, కానిస్టేబుల్ మృతదేహాలకు కోనసీమ జిల్లా అడిషనల్ ఎస్పీ ఏవీఆర్‌పీబీ ప్రసాద్, కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం మృతదేహాలను ఏపీ పోలీసులకు అప్పగించారు. క్షతగాత్రుడు హెడ్ కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు కోదాడ పట్టణ సీఐ శివశంకర్ తెలిపారు.



నరసాపురంలో అశోక్ మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

**పదోన్నతి వస్తుందనుకునే లోపే..**

ఎస్సై అశోక్‌కు ఈ ఏడాది సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి వస్తుందని కుటుంబ సభ్యులు భావిస్తున్న నేపథ్యంలో ఇంతటి ఘోరం జరగడం వారిని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే ఉన్నతాధికారుల సాయంతో అనేక కేసులను ఛేదించి పలు అవార్డులు, రివార్డులను సొంతం చేసుకున్నారు.

అశోక్ స్వస్థలం పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలోని రుస్తుంబాదా కాగా ప్రస్తుతం రాజమహేంద్రవరంలోని ఏవీ అప్పారావు రోడ్డులో కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు సోదరులు, ఒక సోదరి, ఇద్దరు కుమారులు ఉన్నారు. నరసాపురంలోని అశోక్ నివాసంలో మృత దేహం వద్ద కుటుంబ సభ్యులు రోదిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది.

విధి నిర్వహణలో ఎస్సై అశోక్‌కు తోడుగా వెళ్లి మృత్యు ఒడిలోకి వెళ్లిన కానిస్టేబుల్ బ్లెసన్ స్వస్థలం ఆలమూరు. ఆయన తన తల్లి హెప్సీబా, సోదరులు ప్రిన్స్ ఆదిత్య, అలెక్స్ కలసి ఉంటున్నారు. కష్టపడి చదివి ఉద్యోగం సాధించిన బ్లెసన్ తమ కుటుంబానికి అండగా ఉంటాడనుకుంటే హఠాత్తుగా మృతి చెందడంపై కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. వచ్చే ఏడాది కొత్త ఇల్లు నిర్మించుకుని పెళ్లి చేసుకుందామనుకుంటున్న తన సోదరుడు బ్లెసన్ ఆ ముచ్చట తీరకుండానే కానరాని లోకాలు వెళ్లిపోయాడని సోదరులు రోదిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది. బ్లెసన్ మృతి పట్ల పలువురు ప్రముఖులు తమ సంతాపాన్ని తెలియజేశారు.

# ప్రేయసి లేని జీవితం వద్దని!



మృతుడు విజయ్‌కుమార్ (ఫైల్)

**పిఠాపురం:** ప్రేమించిన యువతి చనిపోయింది. ఆమె లేని జీవితం వద్దనుకుని ఆ యువకుడు పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. చివరకు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గొల్లప్రోలు పోలీసులు తెలిపిన కథనం మేరకు మండలంలోని దుర్గాడ జగనన్న కాలనీకి చెందిన ములగపాటి నాగమణికి ఇద్దరు కుమారులు. వారిలో పెద్ద కుమారుడు సురేష్ అరబిందో కంపెనీలో టాంకర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. రెండో కుమారుడు విజయ్ కుమార్ (24) కాకినాడ ఆర్టీసీలో కాంట్రాక్ట్ పద్ధతిపై డ్రైవర్‌గా పనిచేసి, మానేసి ప్రస్తుతం ఇంటి వద్దనే ఉంటున్నాడు. తాను ప్రేమించిన యువతి చనిపోయిందని తానూ చనిపోవాలనుకుంటున్నట్టు కొంతకాలంగా విజయ్ కుమార్ తల్లితో చెప్పేవాడు. ఎవరి కోసమో నువ్వెందుకు చనిపోవడం మేమందరం ఉన్నాం కదా అని తల్లి ధైర్యం చెప్పేది. ఈ నేపథ్యంలో ఈనెల 24వ తేదీ సాయంత్రం విజయ్ కుమార్ గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అతడు వాంతులు చేసుకోవడం చూసిన స్థానికులు అతని అన్న సురేష్‌కు సమాచారం ఇచ్చారు. అతడు వెంటనే వచ్చి అంబులెన్స్‌లో పిఠాపురం ప్రభుత్వాస్పత్రికి తీసుకువెళ్లగా అక్కడ ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. బుధవారం చికిత్స పొందుతూ అతడు మృతి చెందాడు. బంధువుల ఫిర్యాదు మేరకు ఎస్సై ఎస్.రామకృష్ణ కేసు దర్యాప్తు చేసున్నారు.


**పురపాలక సంఘం - మండపేట**

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి.నెం. 199/2025-ఇ1 తేది:26-06-2025

**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు**

మండపేట పురపాలక సంఘ ఇంజనీరింగ్ విభాగమునకు సంబంధించి 4 పనులకుగాను మున్సిపల్ సాధారణ నిధులతో రూ.43.85లక్షలు అంచనా వ్యయంతో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు మండపేట పురపాలక సంఘ కమిషనరు వారిచే ఆన్‌లైన్ ద్వారా కోరబడుచున్నవి.

1. షెడ్యూల్ డౌన్ లోడింగ్ ప్రారంభ తేది : ది.27-06-2025 సమయం : ఉదయం గం. 10.00ల నుండి
2. ఒక పనికిగాను షెడ్యూల్ డౌన్ లోడ్ ముగింపు తేది : ది.05-07-2025 సమయం : సాయంత్రం గం.04.00ల వరకు
3. 03 పనులకుగాను షెడ్యూల్ డౌన్ లోడ్ ముగింపు తేది : ది.14-07-2025 సమయం : సాయంత్రం గం.04.00ల వరకు
4. మిగిలిన వివరాల కొరకు www.tender.apeprocurement.gov.in నందు చూడగలరు.

సం/-శ్రీ **టి.వి.రంగారావు,** కమిషనరు, మండపేట పురపాలక సంఘం



**కెనరా బ్యాంక్ Canara Bank** (భారత ప్రభుత్వరంగ సంస్థ) | సిండికేట్ Syndicate

**ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ**
డి నెం.2-26-1, 50 బిల్డింగ్స్ సెంటర్, వార్డు నెం.5, శ్రీనగర్, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా-533003. ఫోన్: 0884-2366727

## స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 30.07.2025 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయడమైనది.

**ఇ-వేలం తేది & సమయం: 30-07-2025, ఉ॥ 10.30 గం.ల నుండి 11.30 గం.ల వరకు**
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 29.07.2025, సా॥ 4.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

**కెనరా బ్యాంక్, కాకినాడ మెయిన్ బ్రాంచ్ (0626), ఫోన్: 8331015628**

1. ఋణగ్రహీత(లు): శ్రీమతి. తానింకి రాజ రాజేశ్వరి, భర్త: తానింకి సతీష్.
బకాయి మొత్తం: తేది. 02.02.2025 నాటికి రూ. 28,78,297.86 + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:
పూర్వపు తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, సర్పవరం సబ్-రిజిస్ట్రీ, కాకినాడ రూరల్ మండలం & రమణయ్యపేట గ్రామపంచాయతీ, గ్రామం, సర్వే నెం.284/1, 284/2, 20/1P, లోని భూమిని L. P. No. 569/82 ద్వారా ఆమోదించిన లేఅవుట్ ప్లాన్ ప్రకారం ఇంటి స్థలాలుగా విభజించినదానిలో ప్లాట్ నెం.102 నందు 311 చ॥గ॥ లేదా 260.04 చ॥మీ॥ స్థలానికి కొలతలు మరియు హద్దులు: తూర్పు: 40.0 అ॥ = 12.19 మీ॥ - 33 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: 40.0 అ॥ = 12.19 మీ॥ - ప్లాట్ నెం.108 స్థలం, దక్షిణం: 70.0 అ॥ = 21.33 మీ॥ - ప్లాట్ నెం.101 స్థలం, ఉత్తరం: 70.0 అ॥ = 21.33 మీ॥ - ప్లాట్ నెం.103 స్థలం. ఈ హద్దులలో గల 311 చ॥గ॥ లేదా 260.04 చ॥మీ॥ స్థలంలో అవిభాజ్యపు అన్‌డివైడెడ్ వాటా 38.875 చ॥గ॥ లేదా 32.504 చ॥మీ॥ అన్ని ఈజ్‌మెంటరీ & కామన్ హక్కులతో. పైన తెలిపిన 'A' షెడ్యూలులోని మొత్తం స్థలంలో నిర్మిస్తున్న "MNR టవర్స్" పేరు గల అపార్ట్‌మెంట్, మూడవ అంతస్తులో 1000 చ॥అ॥ ప్లింత్ ఏరియా (ప్లాట్ ఏరియా, ఉమ్మడి ఏరియా & కార్ పార్కింగ్ ఏరియా కలుపుకొని) అనుపూర్వగా నిర్మించిన ఫ్లాట్ నెం. T-2. ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: ఉమ్మడి వరండా, లిఫ్ట్, మెట్లు, ఉమ్మడి వరండా తదుపరి ఫ్లాట్ నెం.T-1, పడమర: ఖాళీ ఆకాశం, దక్షిణం: ఖాళీ ఆకాశం, ఉత్తరం: ఖాళీ ఆకాశం. ఈ హద్దులలో గల ఫ్లాట్‌తో స్టిల్ట్ ఫ్లోర్‌లోని పార్కింగ్, ఉమ్మడి దారులు మరియు అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా యావత్తు.

| రిజర్వు ధర: రూ. 19,00,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 1,90,000/- |
| --- | --- |

**కెనరా బ్యాంక్, గాంధీ నగర్ బ్రాంచ్ (2759), కాకినాడ, ఫోన్: 8331015633**

2. ఋణగ్రహీత(లు): శ్రీ చీకట్ల సూరిబాబు, తండ్రి: సత్యనారాయణ, 2) శ్రీమతి చీకట్ల ఉమాదేవి, భర్త: సి.హెచ్ సూరిబాబు
బకాయి మొత్తం: తేది. 24.02.2025 నాటికి రూ. 27,09,468.78 + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:
తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ ఎస్.ఆర్.ఓ. పరిధి, కొవ్వాడ గ్రామ పంచాయితీ పరిధి మరియు గ్రామం, సర్వే నెం. 27/1, మొత్తం ఎ. 4.41 సెంట్లు భూమి లేఅవుట్‌గా మార్చబడినది. ఎల్‌పినెం. 21/85-84 తేది: 07.12.1983, పంచాయితీ రిజల్యూషన్ నెం. 46 తేది: 23.01.1983 మరియు ప్లాన్ ఆమోదించబడినది. ప్లాట్ సైట్ నెం అందులో నెం. 34 ఇది పూర్తి స్థాయిలో 306.66 చ॥గ॥ మరియు దానిలో ఉత్తర దిశలో 153.33 చ॥గ॥ = 128.20 చ॥గ॥ ఖాళీ స్థలము మరియు తేది: 09.12.2017 నాటి బీపి నెం. 18/2017 కొవ్వాడ గ్రామపంచాయతీ, సెక్రటరీ ద్వారా ఆమోదించబడిన ప్లాన్ ప్రకారం ఆర్.సి.సి. రూఫ్ గ్రౌండ్ మరియు 1వ అంతస్తు రెసిడెన్షియల్ బిల్డింగ్ నిర్మాణానికి ప్రతిపాదించబడింది. హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 35, దక్షిణం: ఈ ప్లాట్ నంబర్‌లోని మిగిలిన సైట్‌ను 2004లో విజ్జపురెడ్డి దేవి పేరున అమ్మకందారు జామి జి.పి.ఎ. డాక్యుమెంట్ నెం. 6019/2004 చేయడమైనది (ఎస్.ఆర్.ఓ. కాకినాడ), తూర్పు: 30 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: స్థలం ప్లాట్ నెం. 33.
పై హద్దులలో గల 153.33 చ॥గ॥ = 128.20 చ॥మీ॥ అన్ని సాధారణ మార్గాలు, అన్ని ఈజ్‌మెంటరీ హక్కులు మొదలైన వాటితో ఖాళీగా ఉన్న స్థలం. టైటిల్ హోల్డర్: 1. శ్రీ. చీకట్ల సూరిబాబు, తండ్రి: సత్యనారాయణ & 2. శ్రీమతి. చీకట్ల ఉమాదేవి, భర్త: సి.హెచ్ సూరిబాబు.

| రిజర్వు ధర: రూ. 36,00,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 3,60,000/- |
| --- | --- |

**కెనరా బ్యాంక్, కాకినాడ గాంధీనగర్ టి.ఇ.ఎస్. బ్రాంచ్ (13259), ఫోన్: 9440905122**

3. ఋణగ్రహీత(లు): 1. మెస్సర్స్ వినాయక ఫీడ్స్, 2. శ్రీ చిట్టూరి కోటేశ్వరరావు (మేనేజింగ్ పార్టనర్), 3. వివరాసుల సత్తిబాబు, తండ్రి: లేటు దేవయ్య మరియు హామీదారు: శ్రీమతి చిట్టూరి అనంత లక్ష్మి, భర్త: కోటేశ్వరరావు.
బకాయి మొత్తం: తేది. 28.02.2025 నాటికి రూ. 48,34,322.71/- + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:
ఆస్తి యజమాని/తనఖాదారుని పేరు: శ్రీమతి చిట్టూరి అనంత లక్ష్మి, భర్త: కోటేశ్వరరావు: తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సర్పవరం సబ్-రిజిస్ట్రీ, సర్పవరం గ్రామ పంచాయితీ ఏరియా, సర్పవరం గ్రామం, సర్వే నెం.35 నందు మొత్తం 240.39 చ॥గులలో నున్న 185.06 చ॥గులు ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: కొంత భాగం కొండపల్లి శ్రీను స్థలం, కొంత భాగం గిడిజాల కరుణబాబు అమ్మిన ఆస్తి మరియు కొంత భాగం దారి, పడమర: రామేశ్వరపు రంగనాయకులు స్థలం, ఉత్తరం: పిట్టా అప్పారావు స్థలాలు, దక్షిణం: వెల్ల సత్య ప్రసాద్ మరియు ఇతరుల స్థలం.

| రిజర్వు ధర: రూ. 17,50,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 1,75,000/- |
| --- | --- |

**కెనరా బ్యాంక్, డెయిరీ ఫార్మ్ సెంటర్ బ్రాంచ్ (13262), ఫోన్: 7382616749**

4. ఋణగ్రహీత(లు): శ్రీమతి బసవన కుమారి, భర్త: బి. నాయుడు మరియు హామీదారు(లు): శ్రీమతి యలమర్తి మంగతాయారు, భర్త: యలమర్తి గోవింద
బకాయి మొత్తం: తేది. 28.02.2025 నాటికి రూ. 7,45,643.06/- + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:
తూర్పు గోదావరి జిల్లా, జగ్గంపేట మండలం, జగ్గంపేట సబ్-రిజిస్ట్రీ, జగ్గంపేట గ్రామం మరియు జగ్గంపేట గ్రామపంచాయితీ, గెద్దపేట వీధి, వార్డు నెం. 9, ఎస్.నెం. 222/1, డి.నెం. 9-27/1 లో 206 చ॥గ॥ స్థలం మరియు అందులోని గ్రౌండ్, 1వ మరియు 2వ అంతస్తులు కలిగిన ఆర్‌సిసి రెసిడెన్షియల్ బిల్డింగ్. హద్దులు: తూర్పు: చిటూరి వారు గోడ, పడమర: రౌతు రాజన్న స్థలం మరియు ఇల్లు, ఉత్తరం: జోస రాజమ్మ స్థలం, దక్షిణం: లేన్. పైన తెలిపిన హద్దులతో డి.నెం. 9-27/1 లో 206 చ॥గ॥ పశ్చిమం వైపుగా స్థలం మరియు అందులోని గ్రౌండ్, 1వ మరియు 2వ అంతస్తులు కలిగిన ఆర్‌సిసి రెసిడెన్షియల్ బిల్డింగ్. టైటిల్ హోల్డర్ పేరు: శ్రీమతి బసవన కుమారి, భర్త : బి. నాయుడు.

| రిజర్వు ధర: రూ. 36,20,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 3,62,000/- |
| --- | --- |

**కెనరా బ్యాంక్, కాకినాడ నాగమల్లితోట బ్రాంచ్ (2765), ఫోన్: 8331015634**

5. ఋణగ్రహీత(లు): శ్రీ యేనుగు కె వి ఎన్ శర్మ, తండ్రి: వై. వెంకట రత్నం మరియు హామీదారు: శ్రీమతి. యేనుగు కృష్ణ కుమారి, భర్త: వై కె వి ఎన్ శర్మ. బకాయి మొత్తం: తేది. 22.06.2025 నాటికి రూ. 5,68,828.46/- + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:
తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సామర్లకోట సబ్-రిజిస్ట్రీ, తిమ్మాపురం గ్రామపంచాయితీ, తిమ్మాపురం గ్రామం, ఎస్‌నెం.29/1, 29/3, 29/5, 30/1, 30/2, 30/3, 30/5, 30/6, 30/7, 30/8, 30/9, 31/1, 31/3, 31/4, 31/5, డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, హైదరాబాద్‌చే ఎల్‌పి. నెం. 56/1993 ప్రకారం ఆమోదం చేయబడిన లే-అవుట్ భూమిని ఇంటి స్థలాలుగా మార్చబడిన తరువాత ప్లాట్ నెం. 155లోని 250 చ॥గ॥ లేదా 210 చ॥మీ॥ విస్తీర్ణం గల ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 154 స్థలం, పడమర : ప్లాట్ నెం. 156 స్థలం, ఉత్తరం: 33 అ॥ వెడల్పు లే-అవుట్ రోడ్డు , దక్షిణం: ప్లాట్ నెం. 164 స్థలం. పైన తెలిపిన హద్దులలో 250 చ॥గ॥ విస్తీర్ణంగల ఖాళీ స్థలం అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా యావత్తు

| రిజర్వు ధర: రూ. 29,25,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 2,92,500/- |
| --- | --- |

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్ మేనేజర్ గారిని లేదా కెనరా బ్యాంక్, కాకినాడ ప్రాంతీయ కార్యాలయం, అధీకృత అధికారి గారిని బ్యాంకు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 7780287813
ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com/ హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 25.06.2025, ప్రదేశం: ప్రాంతీయ కార్యాలయం, కాకినాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


# ఇంటర్నేషనల్ రోబోటిక్స్ పోటీల్లో ప్రతిభ




రోబోటిక్స్ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు

**బాలాజీచెరువు (కాకినాడ సిటీ):** రోబోరోర్ మలేషియా-25 వెఫా రోబోటిక్ నిర్వహించిన ఇంటర్నేషనల్ రోబోటిక్స్ పోటీల్లో కాకినాడ లక్ష్య స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. స్మార్ట్ ఇమాజినరీలో ప్రథమ, తృతీయ స్థానాలు, స్మార్ట్ పైలట్ విభాగంలో రెండు రజత పతకాలు, కాంస్య పతకం సాధించారు. స్మార్ట్ స్పేర్ అటానమస్ విభాగంలో రెండు స్వర్ణం, రజత పతకం సాధించి ఓవరాల్ చాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నారు. టీమ్ వన్‌లో రిహాన్‌సనా, లలిత్ కుమార్‌వర్మ, సాజిత్, ఆదిత్య ఆనంద్, ఎ.వీనిత్‌లు పాల్గొనగా టీమ్-2లో డి.మనోహర్‌రెడ్డి, దుర్గాఆదిత్య శశాంక్, ముకుంద, నాగసాయి అభినవ్, ఎస్.అర్జున్ పాల్గొన్నారు. స్కూల్ డైరెక్టర్ సుగుణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు రోబోటిక్స్ ఒక ప్రత్యేక సబ్జెక్టుగా నేర్పిస్తున్నామన్నారు. ఆదిత్య విద్యాసంస్థల అధినేత శేషారెడ్డి మాట్లాడుతూ పలు దేశాలు పాల్గొన్న పోటీల్లో ఇండియా నుంచి తమ స్కూల్ విద్యార్థులు పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల బృందాన్ని ప్రిన్సిపాల్ వందనబోహ్రా, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఆరుటి గెల!



అబ్బురపరస్తున్న ఆరడుగుల పచ్చ అరటి గెల

**అంబాజీపేట:** సాధారణంగా అరటి గెల రెండు లేదా మూడడుగులు ఉంటుంది. కానీ అంబాజీపేటలో పచ్చ అరటి గెల ఆరు అడుగులు ఉండి అబ్బురపరిచింది. కొర్లపాటివారి పాలేనికి చెందిన కొర్లపాటి వెంకటేశ్వరరావు తన పెరట్లో పచ్చ అరటి మొక్కను పది నెలల క్రితం నాటారు. టిష్యూ కల్చర్‌లో భాగంగా గింజ నాటడం ద్వారా వచ్చిన మొలకను స్థానిక పండ్ల వ్యాపారి గంగ్రోతు సూరిబాబు ఇచ్చారని వెంకటేశ్వరరావు తెలిపారు. ఆ మొక్కను నాటి సేంద్రియ ఎరువులు వాడడంతో సుమారు పది అడుగులు ఎత్తు ఎదిగి బలమైన గెలలు వేసిందన్నారు. చెట్టుకు భారం కాకుండా రెండు వెదురు గెడలను ఇరు వైపులా వేసి బలంగా కట్టి చెట్టుకు నిలబెట్టామన్నారు. ఈ భారీ గెలకు 13 హస్తాల ద్వారా సుమారు 300 కాయలతో బలమైన గెల వేసిందన్నారు. అరటి గెలను పలువురు ఆసక్తిగా తిలకించారు.

## డీసీసీబీ ఇన్‌చార్జి సీఈఓగా ప్రవీణ్‌కుమార్

**బోట్‌క్లబ్ (కాకినాడసిటీ):** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డీసీసీబీ ఇన్‌చార్జి సీఈఓగా ప్రవీణ్‌కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకూ సీఈఓగా పనిచేసిన ఆర్‌వీ నరసింహారావు నియామకం చెల్లుబాటు కాదని రిజర్వుబ్యాంకు చెప్పడంతో ఆయన రాజీనామా చేశారు. మూడు సంవత్సరాల క్రితం ఆయన డీసీసీబీ సీఈఓగా బాధ్యతలు స్వీకరించారు. 2024 డిసెంబర్ 31న ఆయన పదవీ కాలం ముగియడంతో ఆయనకు ఒక సంవత్సరం పాటు సీఈఓగా పొడగింపు ఇవ్వాలని ఏపీ కో- ఆపరేటివ్ బ్యాంకుకు జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా లేఖ రాయడంతో ఆప్కాబ్ దానికి అంగీకరించింది. గత ఆరు నెలలుగా ఆయన సీఈఓగా కొనసాగుతున్నారు. ఎటువంటి ఇంటర్వ్యూ లు లేకుండా డీసీసీబీ సీఈఓగా నియామకం చెల్లదంటూ రిజర్వుబ్యాంకు చెప్పడంతో ఆయన తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది.


**సాక్షి ఉద్యోగ అవకాశాలు**

**WANTED**
- COMMUNICATIVE ENGLISH TRAINERS
- LADY WARDENS

MOHAN HIGH SCHOOL (Day & Residential)
Eswar Nagar, KAKINADA - 5.
Cell: 99892 96555, 90002 50800
E-mail: mei.edu.in@gmail.com

**WANTED**
మా సంస్థ నిర్వహించు తెలుగు, హిందీ ప్రతిభా పరీక్షలను మీ జిల్లాలో నిర్వహించుటకు ఆసక్తి కలిగిన తెలుగు, హిందీ ఉపాధ్యాయులు లేదా స్త్రీ, పురుష అభ్యర్థులు కావలెను.
Salary: 10,000/- +T.A, D.A
మన సంస్కృతి
Cell: 73960 49947

**సాక్షి క్లాసిఫైడ్స్**

**Education**
- డైరెక్ట్10th, Inter, (వయస్సు:18) Degree(All) PG(All) అడ్మిషన్ గైడెన్స్, డిప్లొమో, B.Tech, M.Tech, DBM ఫార్మసీ, M.Phil, Phd, BAMS, BHMS, BUMS. 8143100455, 8074482366 [G-233]

**Real Estate**
HOUSE FOR SALE
- అమలాపురం విశ్వేశ్వర అగ్రహారం "Y" జంక్షన్ హైవే దగ్గర ఇండివిడ్యువల్ 3B/R (12 సెం) ఈస్ట్ ఫేసింగ్ ఇల్లు అమ్మకము.సంప్ర:95154 91556 [SCA-25005518]

**Services**
GOLD FINANCE
- బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

**Wanted**
- కష్టమైన్లే కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు / పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP&డాక్టర్స్ కావలెను. జీ:15 వేలు -40వేలు.ఫ్రీరూం+భోజనం.Hyd.8317512135 [HA-15938]
- రామకృష్ణ ఓల్డేజ్ హోం (AP NO-1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు, ఇంటి/ వంట పని, బేబీ కేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో + వ + జీ 16-18 వేలు. ఏజెంట్ల కమీషన్ 5000/- ✆ 96032 03355, 92814 52843 [SCA25005423]
- ప్రముఖ కంపెనీ ఆఫీస్‌లో వర్క్ చేయుటకు అనుభవం గల స్త్రీ పురుషులు కావలెను. అర్హత: 10th – డిగ్రీ, జీతం: 15,000/– నుంచి Cont: 9908429239 [G-619]
- నిడదవోలు మండలం శంకరాపురంలో హృదయాలయం మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో మానసిక దివ్యాంగులకు సేవ చేయడానికి ఆశ్రమంలోనే ఉండి పనిచేయుటకు వార్డెన్లు జీతం -12వేలు, హెల్పర్లు -15వేలు, అర్హత (ఇంటర్) మగ/ఆడ మరియు డ్రైవర్ -18వేలు. కావలెను. సంప్రదించండి : 62817 04979, 94933 08199. [P-1020]

**ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు**
సాక్షి క్లాసిఫైడ్స్
నాలుగు లైన్లకు రూ. : 400/-
అదనపు లైనుకు రూ. : 90/-
GST 5% Extra
సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం.
ఫోన్స్: 0883-2483010

**గమనిక**
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.